ప్రజాశక్తి
బుధవారం 19 మార్చి 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

థగ్ ఆఫ్ వార్ పోటీలో తాడులాగుతున్న మహిళా, పురుష ప్రజాప్రతినిధులు; క్రీడా జ్యోతితో ప్రజాప్రతినిధులు

వార్త మెయిన్‌లో

ప్రజాప్రతినిధుల క్రీడా సంబరాలు ప్రారంభం

మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో

నేడు అశోక్ లేలాండ్ ప్లాంట్ ప్రారంభం

హాజరుకానున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి - గన్నవరం : భారత ఆటోమొబైల్ రంగంలో 2వ అతిపెద్ద వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ ప్లాంటును విజయవాడ సమీపంలోని మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో 4వస్థానం, ట్రక్కుల ఉత్పత్తిలో 13వ స్థానంలో ఉంది. ఇటీవల భారతదేశంలో 34వ ఉత్తమ బ్రాండ్‌గా ర్యాంక్ పొందింది. 75 సంవత్సరాల చరిత్ర కలిగిన అశోక్ లేలాండ్ 50 దేశాలకు తమ వాహనాలను ఎగుమతి చేస్తోంది. విజయవాడ బెల్ట్‌లో ప్రారంభం కానున్న మొట్టమొదటి ఆటోమొబైల్ ప్లాంటు ఇది. ఇందులో ఫేజ్ -1లో 600 మందికి, ఫేజ్ -2 లో 1200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెబుతున్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో అశోక్ లేలాండ్ బ్రాండ్ వాహనాలను తయారు చేస్తారు. ఈ ప్లాంట్లో 7 మీటర్ల నుండి 13.5 మీటర్ల వరకు బిఎస్-6 మోడల్ బస్సులను ఉత్పత్తి చేస్తారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాల కోసం బాడీ బిల్డింగ్‌ను కూడా చేపడుతుంది. ఈ ప్లాంటు... ఫేజ్-1లో, 2లలో సంవత్సరానికి 2400 బస్సుల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తుంది.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

బాపులపాడు మండలం మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అశోక్ లేలాండ్ ప్లాంట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంగళవారం కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అశోక్ పరిశీలించారు. అశోక్ లే ల్యాండ్ ప్లాంట్ హెడ్ శ్రీధరన్ ఈ కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టరుకు వివరించారు. సాయంత్రం ఐదు గంటలకు మంత్రి లోకేష్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ప్లాంట్లో నూతన బస్సును జండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి ప్లాంట్ ఆవరణలో జరిగే సభలో పాల్గొంటారని వివరించారు. ఏర్పాట్ల పరిశీలనలో గుడివాడ ఆర్‌డిఒ బాలసుబ్రహ్మణ్యం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, తహశీల్దారు మురళీకష్ణ పాల్గొన్నారు.

తిరునాళ్లలో విషాదం

● రంగుల రాట్నం వీల్ ఊడి ఒకరు దుర్మరణం ● మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ చిన తిరునాళ్లలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. తిరునాళ్లలో ఏర్పాటు చేసిన రంగుల రాట్నంలో తిరుగుతూ వీల్ ఊడిపోయి కింద పడడంతో ఓ యువకుడు దుర్మరణం పాలవగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సేకరించిన సమాచారం ప్రకారం... వత్సవాయి మండలం పాత వేమవరం గ్రామానికి చెందిన గింజుపల్లి సాయి మణికంఠ (23) లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా పెనుగంచిప్రోలు వచ్చాడు. రంగులరాట్నం ఎక్కి తిరుగుతుండగా జాయింట్ వీల్ ఊడిపోవడంతో పైనుండి కింద పడిపోయాడు. దీంతో మణికంఠ అక్కడికక్కడే మరణించాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రంగులరాట్నం నుండి ఊడిపడిన వీల్ (రౌండ్ మార్క్‌లో), మృతుడు మణికంఠ (అంతర్ చిత్రంలో)

పెనుగంచిప్రోలు ఘటనపై హోంమంత్రి సీరియస్

ప్రజాశక్తి- నందిగామ

పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తిరునాళ్లలో వైసిపి, టిడిపి కార్యకర్తలు పరస్పరం రాళ్ళ రువ్వుకున్న ఘటనలో పోలీసులు గాయపడడంపై రాష్ట్ర హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించే పోలీసులపై వైసిపి కార్యకర్తలు భౌతిక దాడులకు పాల్పడటం క్షమించరాని నేరమన్నారు. దాడులకు పాల్పడిన వైసిపి కార్యకర్తలపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సిపికి ఆదేశాలు జారీ చేశారు. నిందితులను విచారించి కఠిన శిక్ష పడేలా చూస్తామని తెలిపారు.

రాళ్ల దాడిలో గాయపడిన పోలీసులు

తిరుపతమ్మ తిరునాళ్లలో ఘర్షణ

పరస్పరం రాళ్లు రువ్వుకున్న టిడిపి, వైసిపి శ్రేణులు

ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలు

వార్త మెయిన్‌లో

19-3-2025 బుధవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.23
20-03-2025 గురువారం
సహర్ (ఉదయం) : 4.56

భూ దందా కేసులో మాజీ ఎంఎల్ఎ వంశీకి రిమాండ్

వార్త మెయిన్‌లో

మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ గిరి ఎవరికో?

● పోటీపడుతున్న నరసింహారావు, సురేష్

ప్రజాశక్తి - జి.కొండూరు : నామినేటెడ్ పదవుల భర్తీకి కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంతో ఆశావహులు పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో అన్న అంశం చర్చనీయాంశమంగా మారింది. జి కొండూరు మండలం నుంచి ఇద్దరు నాయకులు ఈ పదవి కోసం పోటీ పడుతున్నారు. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సిఫార్సుతో జి కొండూరుకు చెందిన సీనియర్ నాయకులు ఉయ్యూరు నరసింహారావు మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఆయనే పోటీపడుతున్నారు. అందుకు తగ్గట్లు పావులు కదుపుతున్నారు. మరోవైపు మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ కూడా తనకు ఓసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. జి కొండూరు మండలంలో మొత్తం 22 గ్రామాలున్నాయి. ఉయ్యూరు నరసింహారావు మండలంలో పట్టున్న నాయకుడు కావడంతోపాటు పార్టీలో అనేక పదవులను అలంకరించారు. తెలుగుదేశం పార్టీ అభివద్ధికి పాటుపడిన నేతగా ఆయనకు పేరుంది. పార్టీలో నరసింహారావు సేవలను గుర్తించే 2014లో మాజీ మంత్రి దేవినేని ఉమా ఆయనకు మార్కెట్ యార్డ్ పదవి అప్పగించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి ఆ పదవి తనకు కావాలంటూ నరసింహారావు పట్టుబడుతున్నట్లు సమాచారం. ఆయనను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎమ్మెల్యే వసంత ప్రకటించినట్లు కొందరు ఇప్పటికే సోషల్ మీడియాల పోస్టులు పెడుతున్నారు. మరోవైపు పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన తనకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కావాలని అంకెం సురేష్ కోరుతున్నారు. ఇటు ఉయ్యూరు నరసింహారావు, అటు అంకెం సురేష్ ఈ పదవి కోసం పట్టుబడుతుండడంతో మైలవరం ఎంఎల్ఎ వసంత తల పట్టుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్‌సిలకు దక్కే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది.

వి.నరసింహారావు, అంకెం సురేష్

గ్రామ పంచాయతీ కార్యాలయం - కేతనకొండ
ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామపంచాయతీకి ప్రజాశక్తి దినపత్రిక ద్వారా ఈ దిగువ ఉదహరించిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-4-2025 నుండి ది.31-3-2026 వరకు గ్రామపంచాయతీ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే ది. 25-3-2025వ తేదీన ఉదయం 11-00 గం.లకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్ గ్రామపంచాయతీలో జతకట్టి రశీదును దరఖాస్తునకు జమచేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళలందు అడిగి తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ - 9 మంది	1-4-2025 నుండి	రూ.1000/-
2.	మంచినీటి సరఫరా - 1 వ్యక్తి	31-3-2026 వరకు	రూ.1000/-
3.	వీధి దీపముల నిర్వహణకు-1 వ్యక్తి సేవలు		రూ.1000/-
	మొత్తము - 11 మంది		

నోట్ : 1) గతంలో ఈ గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపు జరుపబడును.

సం॥ మల్లి మౌనిక
పంచాయతీ కార్యదర్శి
కేతనకొండ గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం - చిలుకూరు
ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామపంచాయతీకి ప్రజాశక్తి దినపత్రిక ద్వారా ఈ దిగువ ఉదహరించిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-4-2025 నుండి ది.31-3-2026 వరకు గ్రామపంచాయతీ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే ది. 25-3-2025వ తేదీన ఉదయం 11-00 గం.లకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్ గ్రామపంచాయతీలో జతకట్టి రశీదును దరఖాస్తునకు జమచేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళలందు అడిగి తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ మంచినీటి సరఫరా-1 వ్యక్తి	1-4-2025 నుండి	రూ.1000/-
2.	వీధి దీపముల నిర్వహణకు-1 వ్యక్తి సేవలు	31-3-2026 వరకు	రూ.1000/-
3.	పారిశుధ్య నిర్వహణ - 2 (ఇద్దరు)		రూ.1000/-

నోట్ : 1) గతంలో ఈ గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపు జరుపబడును.

సం॥ గొంది సురేష్
సర్పంచ్,
చిలుకూరు గ్రామపంచాయతీ

సం॥ మల్లికేశ్వరపు శ్రీకాంత్
పంచాయతీ కార్యదర్శి
చిలుకూరు గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం - తుమ్మలపాలెం
ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం గ్రామపంచాయతీకి ప్రజాశక్తి దినపత్రిక ద్వారా ఈ దిగువ ఉదహరించిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-4-2025 నుండి ది.31-3-2026 వరకు గ్రామపంచాయతీ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే ది. 25-3-2025వ తేదీన ఉదయం 11-00 గం.లకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్ గ్రామపంచాయతీలో జతకట్టి రశీదును దరఖాస్తునకు జమచేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళలందు అడిగి తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ - 3 (ముగ్గురు వ్యక్తులు)	1-4-2025 నుండి	రూ.1000/-
2.	వీధి దీపముల నిర్వహణకు-1 వ్యక్తి సేవలు	31-3-2026 వరకు	రూ.1000/-
3.	ట్యాంకు ఆపరేటర్ మంచినీటి సరఫరా-1 వ్యక్తి		రూ.1000/-
	మొత్తం - 5 మంది		

నోట్ : 1) గతంలో ఈ గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపు జరుపబడును.

సం॥ ఎ.సరోజబాయి
పంచాయతీ కార్యదర్శి
తుమ్మలపాలెం గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం, పి.నైనవరం

ఆర్.ఓ.సి. నెం. 7/2025 తేది : 18-3-2025

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పి.నైనవరం గ్రామపంచాయతీనందు 2025-26 ఆర్థిక సంవత్సరంనకు అనగా ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పారిశుధ్య కాంట్రాక్టు లేబరు టెండరు పద్ధతిపై నిర్వహించుటకు ది. 27-3-2025 గురువారం ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గం. వరకు పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 2-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.టెండరుదాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయం నందు టెండరు షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావత్తు సొమ్ము చెల్లించి, రశీదును టెండరు షెడ్యూలుకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామపంచాయతీ కార్యాలయ పనివేళల యందు పొందవచ్చును.

వ.నెం.	పని పేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పి.నైనవరం గ్రామపంచాయతీ పరిధిలో వీధులు శుభ్రపరచుట, డ్రెయిన్స్ క్లీన్ చేయుట వగైరాలు (10 మంది)	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.5000/-
2.	వీధి విద్యుత్ లైట్లు రిపేర్లు -1 వ్యక్తి		
3.	నీటి సరఫరా స్కీము నిర్వహణ-1 వ్యక్తి		

నోట్ : 1) ఈ గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి పైకము చెల్లించబడును.అలస్యమునకు ఎటువంటి ముదరా ఇవ్వబడదు. 2) గతములో ఈ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
3) టెండర్లు తిరస్కరించుటకు గాని ఆమోదించుటకు గాని పంచాయితీకి అధికారము కలదు.
4) సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన తదుపరి పేమెంట్ చేయబడును

సం॥ బట్టా సోమయ్య
సర్పంచ్,
గ్రామపంచాయతీ, పి.నైనవరం

సం॥ కె.సంతోష్ వినోద్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, పి.నైనవరం

అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన వీఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం గులాబీతోటలోని అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలతో కలిసి టిఫిన్ చేశారు.

In the Court of the Hon'ble Principal Family Court Judge at Vijayawada
F.C.O.P. (M.C.) NO. 994/2024

Between:
1. Angadala Pushpa
2. Angadala Naga Sahasra
3. Angadala Teekshita
(Petitioners No. 2 & 3 are being minors Rep. by the mother i.e., 1st petitioner cum Natural Guardian) ... Petitioners

And

Angadala Bheemeswara Rao ... Respondent

To:-
Respondent : Angadala Bheemeswara Rao, S/o. Poturaju, Aged about 40 Years, R/o. D.No. 6-80, Karakampadu Village, Movva Mandal, Krishna District.

పై నెంబరు ఎఫ్.సి.ఓ.పి.నెం.994/2024లో పిటీషనర్ అయిన అంగడాల పుష్ప తనకు, పైన తెలిపిన తన పిల్లలకు ప్రతివాది అయిన అంగడాల భీమేశ్వరరావు మీద పై కోర్టు నందు మనోవర్తి దాఖలా చేయడమైనది. కోర్టు ద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపినప్పటికి ప్రతివాది కావాలని తీసుకోకుండా కాలయాపన చేసియున్నారు. దరిమిలా సదరు కోర్టు వారు ఉత్తర్వుల మేరకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా నోటీసులు పంపిస్తూ ది. 07-04-2025న మీకు వాయిదా వేసి యున్నారు. కావున ప్రతివాది అయిన మీరు ఆ రోజు అనగా ది. 07-04-2025 ఉదయం గం. 10.30 ని.లకు మీరు స్వయంగా కానీ లేదా వకీలు గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

వాయిదా తేది: 07-04-2025

1) అంగడాల పుష్ప 2) అంగడాల నాగ సహస్ర 3) అంగడాల తీక్షిత
(Petitioners No.2 & 3 are being minors Rep.by the mother i.e., 1st petitioner cum Natural Guardian)

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
O.S. No. 649/2021

Between :
Ghantasala Padma and 2 others...Plaintiffs
Vs
Ghantasala Ramakrishna Rao and others .... Defendants

To,
D4 : Beeram Venkateswara Rao, S/o Late Nageswara Rao, Krishna Nagar, Yenamalakuduru.
D5 : Sammeta Ammaji, W/o babu Rao, 7th Lane, Devinagar, Vijayawada.
D6 : Mendu Kumari, W/o Durga Prasad, Balaji Nagar, Krishna Lanka, Vijayawada-13.
D7 : Yerramsetty Venkata Ramana Rao, S/o Late Veera Raghavaiah, Nehru Nagar, D.No. 8-7-31, Guntur.
D8 : Devisetty Kanaka Durga, W/o Gopinath, D.No. 29-5-16, Governorpeta, Vijayawada-2.
D9 : Boyina Venkata Lakshmi, W/o Siva Rama D.No. 29-29-16, Suryaraopeta, vijayawada-2.
D10 : Kolagani Kumari, W/o Srinivasa Rao, D.No. 8-7-31, Nehru Nagar, Guntur.
.... Defendants 4 to 9

పై నెంబరు దావాను దావా షెడ్యూలు ఆస్తిని పంచమని కోరుతూ వాది దాఖలు చేసియున్నారు. సదరు దావాలోని 4 to 9 ప్రతివాదులకు ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు ది. 29-4-2025న పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

Vijayawada ఇట్లు.
Dt. 17-3-2025 **Beeram Subba Rao, Advocate for Plaintiffs.**

మహారాజశ్రీ XIVth అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కమ్ ఫ్యామిలీ కోర్టు, విజయవాడ.
F.C.O.P. No. 767/2024

బిట్వీన్
తురకా రామకృష్ణ .... పిటీషనర్
అండ్
తురకా సాయి వెంకటలక్ష్మి .... రెస్పాండెంట్

పై నెంబరు F.C.O.P. No. 767/2024 లో పై కోర్టులో 7-4-2025 తేదీన వాయిదా అయివున్నది. ఆ రోజున రెస్పాండెంట్ గానీ, వారి తరపు ఎవరు అయినా హాజరు కావలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానం చేయబడును.

(బై ది ఆర్డర్ ఆఫ్ కోర్ట్)
విజయవాడ.
ది.18-3-2025

డి.సత్యనారాయణ,
అడ్వకేట్,
సెల్ : 984900625

గ్రామ పంచాయతీ కార్యాలయం - ఉప్పులూరు

టెండర్ ప్రకటన

తేది: 17-03-2025

కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామపంచాయతీ నందు ఈ క్రింది వివరించిన పనులు చేయుటకుగాను ఆసక్తిగల వారి నుండి ది. 24-03-2025 తేదిన మధ్యాహ్నం 02.00 గంటల నుండి 02.30 ని॥ల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారి నుండి సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 04.00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పని వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరము	పని కాలం	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ (2)	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ. 500/-
2.	పారిశుద్ధ్యం పనివారు (15)	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ. 500/-
3.	ఎలక్ట్రిషియన్ (1)	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ. 500/-
4.	పంపు మెకానిక్ (ఫిట్టర్) 1	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ. 500/-
5.	ట్రాక్టర్ డ్రైవర్ (1)	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.500/-
6.	ఈ-ఆటో డ్రైవర్ (1)	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.500/-

గమనిక: 1. గతంలో పని చేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయితీ నిధుల నిల్వను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్ స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏకారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయితీకి కలదు.

సం॥ శ్రీమతి లాం సోనియా
సర్పంచ్,
గ్రామపంచాయతీ, ఉప్పులూరు

సం॥ బి.వెంకట్రావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, ఉప్పులూరు

గ్రామపంచాయతీ కార్యాలయం కాసరనేనివారిపాలెం

టెండరు ప్రకటన

తేది: 17.03.2025

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కాసరనేనివారిపాలెం గ్రామపంచాయతీ యందు 2025-26 ఆర్థిక సంవత్సరం నకు అవసరమగు యీదిగువ తెలిపిన పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతి పై 4 వ్యక్తులచే పనులు చేయించుకొనుటకు, సీల్డ్ టెండర్లు ది.22.03.2025 తేదీన ఉదయం 11 గం.ల నుండి 12 గం.ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయం యందు పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు స్వీకరించబడును. కావున సీల్డ్ టెండర్లు దాఖలు చేయువారు, యీ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం గ్రామపంచాయితీ షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.. మిగిలిన విషయాలను గ్రామపంచాయితీ కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	వ్యక్తుల	టెండర్ ధరావత్తు
1.	స్వీపర్ గా పనులు చేయుట	2	ఒక్కొక్కరికి రూ.500/-లు.
2	పి.డబ్ల్యూ.ఎస్ స్కీములు ట్యాంకు ఆపరేటరు	1	ఒక్కొక్కరికి రూ.500/-లు.
3	వీధిదీపములు రిపేరు చేయుట	1	ఒక్కొక్కరికి రూ.500/-లు.

గమనిక: 1. గతంలో పనిచేసినవారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది
2. గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.
3.టెండర్లు స్వీకరించుటకు,నిరాకరించుటకు, ఏకారణం లేకుండా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీకి అధికారంకలదు.

సం॥ ఎం.అనిత వర్మ
గ్రామపంచాయితీ కార్యదర్శి
కాసరనేనివారిపాలెం గ్రామ పంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగపురం
పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్/2025 తేది : 12-03-2025

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, శ్రీరంగపురం గ్రామపంచాయతీ నందు 2025-26 సం॥నకు అనగా ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిన, వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-3-2025 తేదీ బుధవారం రోజున ఉదయం 11-00 గం.లకు సదరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం 2 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులకు మిగిలిన వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పోస్టు వివరము	టెండరు కాలము	ధరావత్తు
1.	వీధిలైట్లు నిర్వహణకు ఎలక్ట్రీషియన్-1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/- లేదా తత్సమాన హామీపత్రం
2.	పిడబ్ల్యుఎస్ ఆపరేటర్-1	॥	॥

కార్యదర్శి నోటు:- సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.
3) సదరు టెండర్లు విషయంలో గ్రామపంచాయతీ వారికి గాని లేక వారి అనుమతి పొందిన వారికి గాని పూర్తి అధికారం కలదు.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండర్లు ఖరారు పరచబడును.

సం॥ డి.పద్మావతి
సర్పంచ్,
శ్రీరంగపురం గ్రామపంచాయతీ.

సం॥ వల్లభనేని బాబు
పంచాయతీ కార్యదర్శి,
శ్రీరంగపురం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతి కార్యాలయము, లంకపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2025 తేది:18-3-2025

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, లంకపల్లి గ్రామపంచాయతి నందు 2025-2026 సం॥మునకు ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-03-2025 తేదీ బుధవారం ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం. 02.00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంల్లో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులకు మిగిలిన వివరాలకు గ్రామ కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	వీధిలైట్లు నిర్వహణకు ఎలక్ట్రీషియన్-1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	పిడబ్ల్యుఎస్ ట్యాంకు ఆపరేటర్-1	॥	॥
3.	పిడబ్ల్యుఎస్ ట్యాంకు ఆపరేటర్-2	॥	॥
4.	స్వీపర్	॥	॥

నోట్ : 1) సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.
3) సదరు టెండర్లు విషయంలో గ్రామపంచాయతీ వారికి గాని లేక వారి అనుమతి పొందిన వారికి గాని పూర్తి అధికారం కలదు. 4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండర్లు ఖరారు పరచబడును.

సం॥ వేమూరి రత్నకుమారి
సర్పంచ్,
లంకపల్లి గ్రామపంచాయతీ.

సం॥ మాగంటి విజయదుర్గ
పంచాయతీ కార్యదర్శి,
లంకపల్లి గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, చినపులిపాక
తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, చినపులిపాక గ్రామ పంచాయితీ నందు ది.01-04-2025 నుండి 31-03-2026వ తేది వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై పొందుటకు 22-03-2025వ తేది ఉదయం 10.00 గం.లనుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వసం.	పని వివరములు 01/04/2025 నుండి 31/03/2026 వరకు	ధరావత్తు
1.	PWS స్కీం నిర్వహణ 1 వ్యక్తి సేవలు	ఒక్కొక్కరికి రూ.1000/-
2.	వీధులు శుభ్రపరుచుటకు 1 వ్యక్తి సేవలు	ఒక్కొక్కరికి రూ.1000/-
3.	వీధి దీపముల రిపేరు, స్విచ్ బోర్డ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు మరియు చేతిపంపుల రిపేరుకు	ఒక్కొక్కరికి రూ.1000/-

గమనిక:-1. గ్రామ పంచాయితీ నిధుల నిల్వను బట్టి వేతనము చెల్లింపు చేయబడును.
2.టెండర్లు రద్దుచేయుటకు,నిరాకరించుటకు గ్రామ పంచాయితీ వారికి అధికారము కలదు. 3. అనుభవము కలవారికి ప్రాధాన్యత ప్రకారం అవకాశము ఇవ్వబడును.

సం/- శ్రీ ఎ.శివరామకృష్ణ
సర్పంచ్,
గ్రామ పంచాయితీ చినపులిపాక

సం/- ఎం.సురేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ చినపులిపాక.

గ్రామపంచాయతీ కార్యాలయం, బొడ్డపాడు
తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, బొడ్డపాడు గ్రామ పంచాయితీ నందు ది.01-04-2025 నుండి 31-03-2026వ తేది వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై పొందుటకు 22-03-2025వ తేది ఉదయం 10.00 గం.లనుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వసం.	పని వివరములు 01/04/2025 నుండి 31/03/2026 వరకు	ధరావత్తు
1.	PWS స్కీం నిర్వహణ 1 వ్యక్తి సేవలు	ఒక్కొక్కరికి రూ.1000/-
2.	వీధులు శుభ్రపరుచుటకు 1 వ్యక్తి సేవలు	ఒక్కొక్కరికి రూ.1000/-
3.	వీధి దీపముల రిపేరు, స్విచ్ బోర్డ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు మరియు చేతిపంపుల రిపేరుకు	ఒక్కొక్కరికి రూ.1000/-

గమనిక:-1. గ్రామ పంచాయితీ నిధుల నిల్వను బట్టి వేతనము చెల్లింపు చేయబడును.
2.టెండర్లు రద్దుచేయుటకు,నిరాకరించుటకు గ్రామ పంచాయితీ వారికి అధికారము కలదు. 3. అనుభవము కలవారికి ప్రాధాన్యత ప్రకారం అవకాశము ఇవ్వబడును.

సం/- శ్రీ ఎం.శివశంకరరావు
సర్పంచ్,
గ్రామ పంచాయితీ బొడ్డపాడు

సం/- డి.రమాదేవి
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ బొడ్డపాడు

గ్రామపంచాయతీ కార్యాలయం, గుర్విందపల్లి
తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, గుర్విందపల్లిగ్రామ పంచాయితీ నందు ది.01-04-2025 నుండి 31-03-2026వ తేది వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై పొందుటకు 22-03-2025వ తేది ఉదయం 10.00 గం.లనుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వసం.	పని వివరములు 01/04/2025 నుండి 31/03/2026 వరకు	ధరావత్తు
1.	PWS స్కీం నిర్వహణ 1 వ్యక్తి సేవలు	ఒక్కొక్కరికి రూ.1000/-
2.	వీధులు శుభ్రపరుచుటకు 1 వ్యక్తి సేవలు	ఒక్కొక్కరికి రూ.1000/-
3.	వీధి దీపముల రిపేరు, స్విచ్ బోర్డ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు మరియు చేతిపంపుల రిపేరుకు	ఒక్కొక్కరికి రూ.1000/-

గమనిక:-1. గ్రామ పంచాయితీ నిధుల నిల్వను బట్టి వేతనము చెల్లింపు చేయబడును.
2.టెండర్లు రద్దుచేయుటకు,నిరాకరించుటకు గ్రామ పంచాయితీ వారికి అధికారము కలదు. 3. అనుభవము కలవారికి ప్రాధాన్యత ప్రకారం అవకాశము ఇవ్వబడును.

సం/- శ్రీ యు.ఉదయభాస్కరరావు
సర్పంచ్,
గ్రామ పంచాయితీ గుర్విందపల్లి

సం/- ఎ.జ్యోతి
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ గుర్విందపల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయం- యలమర్రు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: /2025 **తేదీ: 18.03.2025**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2025 నుండి ది. 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలంనకు పనిచేయుటకు ది. 22-3-2025 వ తేదీ శనివారం ఉదయం 11 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు ట్యాంకు వాచర్స్-2, కంట్రిక-1 (ముగ్గురు వ్యక్తుల సేవలు)	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము
2	పైప్‌లైన్ నిర్వహణ (ఫిట్టర్)-1 (ఒక వ్యక్తిసేవలు)	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము
3.	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు-2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము
4.	పారిశుధ్య నిర్వహణ పనులకు (స్వీపర్స్-6) (ఆరుగురు వ్యక్తుల సేవలు)	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు,తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం॥ కొల్లూరి అనూష
సర్పంచ్
గ్రామపంచాయతీ, యలమర్రు

సం॥ డి.సిహెచ్.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, యలమర్రు

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుడివాడ: రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒంటిపూట బడులను ప్రకటించినా జిల్లాలో కొన్ని చైతన్య, నారాయణ, గౌతమ్ లాంటి కార్పొరేటు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలలను నడుపుతున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు సైతం చోద్యం చూస్తున్నారపి, కార్పొరేట్ పాఠశాలలకు అండగా నిలుస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరుతూ కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యదర్శులు తరుపున రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు సంఘం ప్రచార కార్యదర్శి బి కోటయ్య, కార్యదర్శులు కె రామ్మోహన్‌రావు, కె నరసింహారావు, మాధవేంద్రరావు, వెంకటరత్నం పాల్గొన్నారు.

'బాబ్జీ అడుగు జాడల్లో పయనించాలి'

ప్రజాశక్తి-గుడివాడ: మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అడపా బాబ్జీ అడుగు జాడల్లో పయనించాలని బాబ్జీ సేన కన్వీనర్ అద్దేపల్లి పురుషోత్తం అన్నారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ అడపా బాబ్జి తతీయ వర్ధంతిని బాబ్జీ సేన కన్వీనర్ అద్దేపల్లి పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏజికె సెంటర్‌లోని అడపా బాబ్జీ విగ్రహం వద్ద వైసిపి నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, వెంపటి సైమన్‌లతో కలసి మాట్లాడుతూ ప్రజా నాయకులకు మరణం ఉండదని, వారు చేసిన మంచి పనుల ద్వారా ప్రజల హదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అడపా బాబ్జి అభిమానులు డివిఎస్ శ్యామ్‌కుమార్, మాచీరాజు, పందిళ్ళ మల్లి, యార్లగడ్డ మురళి, అడపా పండు, నల్లమోతు జగదీష్, అడపా నాగరాజు, పుచ్చకాయల సురేష్, యడ్లపల్లి బుజ్జులు తదితరులు పాల్గొన్నారు.

Before The District Consumer Disputes Redressal Commission : Nellore

C.C.No. 125/ 2024

Mavilla Kaveri - Complainant

Vs

1. **M/s. TVS Motor Company,**
Rep.by its Managing Direcotr,
Post Box No.4, Haritha, Hosur -635109,
Krishnagiri District, Tamilnadu, India.
and 3 others - Opposite Parties

Notice to 2nd Opposite Partie

M/s, TVS Motor Company,
Rep.by its Manager, D.No.58-2-35,
NCK Plaza, Near NTR Circle, Patamata,
Vijayawada - 520010.

పై నెంబరున కంప్లయినెంట్ మీ మీద C.C.No. 125/2024 దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే02-04-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.వెంకటేశ్వర రావు, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
ఇ.రేవతి, బి.ఎ., బి.ఎల్.,
కంప్లయినెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

కారు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-గన్నవరం: చిన్న ఆటపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ ఎదుట జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ప్రమాదంలో అవుతు శ్రీనివాసరెడ్డి (55) మృతిచెందాడు. గన్నవరం మండలం వీరపనేని గూడెం గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డిని కారు ఢీకొంది. మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, రొయ్యూరు
తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, రొయ్యూరు గ్రామ పంచాయితీ నందు ది.01-04-2025 నుండి 31-03-2026వ తేది వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై పొందుటకు 22-03-2025వ తేది ఉదయం 10.00 గం.లనుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వసం.	పని వివరములు 01/04/2025 నుండి 31/03/2026 వరకు	ధరావత్తు
1.	PWS స్కీం నిర్వహణ 1 వ్యక్తి సేవలు	ఒకొక్కరికి రూ.1000/-
2.	వీధులు శుభ్రపరుచుటకు 3 వ్యక్తి సేవలు	ఒకొక్కరికి రూ.1000/-
3.	వీధి దీపముల రిపేరు, స్విచ్ బోర్డ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు మరియు చేతిపంపుల రిపేరుకు	ఒకొక్కరికి రూ.1000/-

గమనిక:-1. గ్రామ పంచాయితీ నిధుల నిల్వను బట్టి వేతనము చెల్లింపు చేయబడును.
2.టెండర్లు రద్దుచేయుటకు,నిరాకరించుటకు గ్రామ పంచాయితీ వారికి అధికారము కలదు. 3. అనుభవము కలవారికి ప్రాధాన్యత ప్రకారం అవకాశము ఇవ్వబడును.

సం/- శ్రీ ఎన్.ప్రభుదాసు
సర్పంచ్,
గ్రామ పంచాయితీ రొయ్యూరు,

సం/- ఎం.కృష్ణమోహన్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ రొయూరు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నందిగామ
ఎన్టీఆర్ జిల్లా.

ఆర్‌ఓసి.నెం..5/2025. **తేదీ. 17.3.2025.**

టెండరు ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండల ప్రజా పరిషత్, నందిగామ కార్యాలయమునకు సంబంధించి ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా సప్లయి చేయుటకు ది. 01.4.2025 నుండి తేదీ 31.3.2026 వరకు కావున 27-3-2025వ తేదీ ఉదయం గం. 12.00లకు సీల్డు టెండర్ లను స్వీకరించబడును. టెండర్ నకు ధరావత్తు చెల్లించి రశీదు ను జతపరచవలెను. టెండర్ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 2.00 ని. లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట , తిరస్క రించుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

	కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు	
వ. నెం.	వివరము	ధరావత్తు
	నెలకు రూ. 9000/- చొప్పున వేతనం	
1.	ఆఫీసు అటెండరుగా .. 1 వ్యక్తి	రూ. 1000/-

గమనిక: 1.గతంలో ప్రభుత్వ ఆఫీసు లో పనులు చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పి. శ్రీనివాసరావు,
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
నందిగామ.

గ్రామపంచాయతీ కార్యాలయము, గుడ్లవల్లేరు

ఆర్‌ఓసి నెం. 09/2025 **తేది : 17-03-2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 25-03-2025వ తేదీ మంగళవారం ఉదయం 10-00 గం.ల నుండి 01-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.03-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	పారిశుధ్య పనులు నిర్వహించుటకు 30 మందిని సరఫరా 20 మంది పురుషులు, 10 స్త్రీలు (20+10) = 30 సప్లయి చేయుట	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5000/-లు లేదా హామీపత్రము
2.	నీటి సరఫరా నిర్వహణకు-2 (ఇద్దరు) ఫిట్టర్లు సప్లయి చేయుట	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము
3.	నీటి సరఫరా నిర్వహణ సహాయకులు-5 (ఐదుగురు) వ్యక్తులు సప్లయి చేయుట	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము
4.	పారిశుధ్య ట్రాక్టర్-2, వ్యాను నడుపుటకు-1 (మొత్తం ముగ్గురు) లైసెన్సు కలిగిన డ్రైవర్లు సప్లయి చేయుట	- డిటో-।	రూ.5000/-లు లేదా హామీపత్రము
5.	వీధి దీపాల నిర్వహణకు ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము

నోట్:-1 ప్రసుతము పనిచేయుచున్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లింపు జరుగును. 3) గ్రామపంచాయతీ కార్యదర్శి వారు చెప్పిన పనిచేయవలెను. రోజుకు 8 (ఎనిమిది) గంటలు పనిచేయవలెను. (4) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు లేదా వాయిదా వేయుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. (5) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి మాత్రమే టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. దానికి లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు

సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు.

సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 44 డివిజన్ లో సుమారు 72 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న పలు అభివద్ధి పనులను తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మంగళవారం పరిశీలించారు. ఈ డివిజన్లోని పార్థసారథి వీధిలో అవుట్ ఫాల్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణం, యద్దనపూడి వారి వీధి, మువ్వల వారి వీధి, గంజి ఎల్లమందయ్య వీధి ప్రాంతాల్లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మైలవరపు దుర్గారావు మాట్లాడారు. డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం తాము కషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిఈ పురుషోత్తం, ఎఇ రామకృష్ణ, సచివాలయం సెక్రటరీ హర్షిత, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి - తిరువూరు : పశువులకు వ్యాధినిరోధక టీకాలు వేయించడంలో నిర్లక్ష్యం వద్దని జిల్లా పశుసంవర్ధక అధికారి ఎం.హనుమంతరావు పశుయజమానులకు సూచించారు. తిరువూరు 20వ వార్డు, గంపలగూడెం మండలం అనుముల్లంక, తిరువూరు రూరల్ మండలంలోని చౌటపల్లి, ముసుకుళ్ళ, వావిలాల గ్రామాల్లో మంగళవారం పశు వులకు గాలి కుంటువ్యాధి టీకాలు, బ్రూసెల్లో సిస్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పశువులకు ఈ టీకాలు వేయించకపోతే వచ్చే ఇబ్బందులను వివరించారు. పశువులకు వేసవిలో తాగునీటి సదుపాయం కల్పించి, వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. తిరువూరు మండలంలోని వావిలాల పశువైద్య శాల భవనం శిథిలా వస్థకు చేరినందున ప్రత్యామ్నాయ చర్యలపై సూచనలిచ్చారు. తిరువూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ సింగ్, వైద్యా ధికారులు అభిలాష్, స్వప్న, శ్వేత, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి గోపాలకృష్ణ, వైద్య సహాయకులు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపిడిఓ సునీత శర్మకు వినతిపత్రం అందించారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణలో శానిటేషన్ సిబ్బంది కొరత, డోర్ టు డోర్ కలెక్షన్ చేయటానికి టార్గెట్లు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పంచాయతీ పోర్టల్ సేవలు పంచాయతీ కార్యదర్శులపై మోయలేని భారం మోపుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇంటి పన్నుల సేకరణ, సమావేశాల నిర్వహణ, పౌర సేవలతో సతమతం అవుతూ అనారోగ్యాల బారిన పడాల్సి వస్తోందని వాపోయారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మునేశ్వరరావు, అనిల్, మురళి, మౌనిక, మాధవి, వెంకటేష్, శ్రీకాంత్, భాష, సరోజ సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

నూకాంబికమ్మను దర్శించుకున్న ఎంఎల్ఎ సుజనా

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురంలోని పున్నమి ఘాట్ వద్ద ఉన్న నూకాంబిక ఆలయాన్ని ఎంఎల్ఎ సుజనా చౌదరి మంగళవారం సందర్శించారు. గౌరీ పరమేశ్వర సంస్థాన ట్రస్ట్ చైర్మన్ దాడి అప్పారావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సుజనా చౌదరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌరీ పరమేశ్వరులకు పంచామృతాలతో అభి షేకాలను నిర్వహించామని ఆలయ చైర్మన్ దాడి అప్పారావు తెలిపారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతన కొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షులు రామినేని రాజశేఖర్ పాల్గొన్నారు. గ్రేస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మొగులూరు ఎలీషా మాట్లాడుతూ సమాజ సేవ మనందరి బాధ్యత అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిం చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిం చాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కొమ్మూరి గోపాలరావు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు ఈ అవకాశాన్ని కల్పించిన గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక 21వ డివిజన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో 106, 108 సచివాలయ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ 21వ డివిజన్‌లో మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల పై కప్పులు మార్చుకునేందుకు రూఫ్ కన్వర్షన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి కృష్ణ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తూ...ప్రజలను కలుపుకొని ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలను వ్యక్తిగత దరఖాస్తులను, వినతులను స్వయంగా జిల్లా కలెక్టర్, నగర కమిషనర్‌కు గత ఏడాది జులై మాసంలో అందజేయడం జరిగిందని అయినా నేటికీ పరిష్కారం కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు కోరాడ రమణ, నాయకులుఆర్ అప్పలనాయుడు, లక్ష్మి, పద్మిని తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యలపై సచివాలయ ఉద్యోగులకు వినతిపత్రాన్ని అందజేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికవాడల్లో సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు సిపిఎం బృందంతో మాట్లాడుతూ ఇసుక నేటికీ అందుబాటులో సరిగా ఉండనందున పనులు తగ్గిపోతున్నాయని, పనికి తగిన వేతనం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు పెరిగాయని, వచ్చే రాబడికి, ఖర్చులకు పొంతన ఉండటం లేదని, ఏళ్ల తరబడి అద్దె ఇళ్లల్లోనే వేలకు వేలు అద్దెలు చెల్లిస్తూ అతి కష్టంపై ఉండాల్సి వస్తోందని చెప్పారు. సంక్షేమ భోర్డు నిధులను భవన కార్మికులకు ఖర్చు చేయడం లేదని తదితర సమస్యలను కార్మికులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు ఎం.బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వం కట్టించిన అపార్ట్మెంట్లలో చాలా ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని నిర్మాణం రంగంలో పనిచేసే కార్మికులో అర్హత ఉన్నవారికి తక్షణమే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేస్త్రి యస్.రాజేష్, వెంకటేశ్వరరావు, వెంకటరమణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట రోడ్డు సాయినగర్‌లో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నగర్ వాసులు సాయి నగర్‌ల డ్రైనేజీ కాలువలు తీయటం లేదని, ఆటోనగర్‌లో గల ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యంతో తాము ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, ఈ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల భూగర్భ జలాలు సైతం కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాయినగర్ గత 30 సంవత్సరాల క్రితం 196 మందికి ఇళ్ల పట్టాలిచ్చారని, రెండు సంవత్సరాల క్రితం తమకు ప్రభుత్వం ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం దారుణమని తక్షణమే ప్రభుత్వం నివాసం ఉంటున్న తమకు ఇండ్ల పట్టాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్.నాగమణి, సిపిఎం నాయకులు కోటా కృష్ణ దంతాల రాజేశ్వరి, జె.వెంకటరావు, స్థానిక మహిళలు ఖాజా, కోటేశ్వరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** ప్రజా చైతన్య యాత్రలో భాగంగా విస్సన్నపేట స్థానిక కొత్తపేట ఏరియాలోని మంగళవారం డ్రైనేజీ వ్యవస్థను సిపిఎం విస్సన్నపేట మండలం కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా స్థానికులతో డ్రైనేజీ సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట వాసులు మాట్లాడుతూ ఎంత కాలంగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నామో తెలిపారు. తమ ప్రాంతానికి డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడం లేదని, చెత్త అడ్డుపడి రోడ్డుపూనే మురుగునీరు పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల ప్రభావంతో రోగాలబారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీపారుదలకు చర్యలు తీసుకుని రోగాల బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, నాయకులు పులిబళ్ళ ఏడుకొండలు, గద్దల రామకష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

విజయవాడ 21వ డివిజన్‌లో నిరసన కార్యక్రమంలో దోనేపూడికాశీనాథ్, తదితరులు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న నాయకులు

విస్సన్నపేటలో డ్రైనేజీ సమస్యను సిపిఎం బృందానికి చూపిస్తున్న స్థానికులు

జగ్గయ్యపేటలో...

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ మున్సిపల్ కార్మికుల సమావేశం పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆప్కాస్‌ను ఏర్పాటు చేసిందని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసిందని, మరలా కాంట్రాక్టర్ల చేతిలో పెడితే దోపిడీకి తెరలేపడమే అని విమర్శించారు. ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు పారా యలకమ్మ, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు ఎస్.ప్రణయ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

రవాణా రంగ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

24న చలో పార్లమెంటు కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రవాణా రంగ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ 25న చలో పార్లమెంట్ నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి, కె.దుర్గారావు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రం బిఆర్‌టిఎస్ రోడ్డులోని నండూరు ప్రసాద్ భవన్ సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం భారత న్యాయ సంహిత (106)1,2 చట్టాన్ని అమలు చేయాలని చూస్తుందని దీని ఫలితంగా మోటార్ కార్మికులపై లక్షల రూపాయల జరిమానాలు సంవత్సరాల తరబడి శిక్షలు పడే అవకాశం ఉందని పోరాటాల ద్వారా బి.జె.పి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న మోటార్ వెహికల్ చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి ఎం. హనుమంతరావు, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.కె దుర్గావళీ, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.వి రెడ్డి, డి.కోటయ్య, ఆఫీస్ బేరర్స్ ఆర్. సుబ్బరాజు, ఎం. ప్రభుదాసు, కోరుకొండ శ్రీనువాసరావు. ఎస్.కె రఫీ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడారు. ఎండనకా, వాననకా 24 గంటలు రోడ్లపై వాహనాలు నడిపే డ్రైవర్లకు కనీస రక్షణ లేదని, మరోపక్క ఇఎంఐలు బ్యాంకు లోన్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఓలా, రాపిడో పోర్టర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాలు చట్టంలో అగ్రి గ్రేటర్ అనే కొత్త సెక్షన్ 93ను చేర్చిందనర్నారు. దీనివల్ల తీవ్ర ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మదర్ థెరిస్సా ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ ఆర్ చంటి, మైలవరం రూట్ ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ జి ఏసుబాబు ఆటో వర్కర్స్ పాల్గొన్నారు.

విజయవాడలో కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నంలో కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

'ఆవిష్కరణ-ప్రజ్వలనం'పై ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో కళాశాలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పది రోజుల పాటు ఈ నెల 9వ తేదీ నుండి 18వ తేదీ మంగళవారం వరకు 'ఆవిష్కరణ-ప్రజ్వలనం' అనే అంశంతో డిజైన్ థింకింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ సిఎ చిత్త అమర సుధీర్ ప్రోత్సాహంతో సిటిఒ, స్టాగ్ ఇన్నోవేషన్, హైదరాబాద్ నుండి డాక్టర్ వి.వి.సురేష్ బాబు ఈ పది రోజుల పాటు విద్యార్థులకు డిజైన్ థింకింగ్ మెథడాలజీని, వినియోగ దారుల అవసరాలకు సృజనాత్మక ఆలోచనలు జోడించి ఉత్తమ పరిష్కారాలను గుర్తించడం వంటి వివిధ నైపుణ్యాలతో, హాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్ ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ప్రోగ్రామ్స్ నేర్పించారని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి దుర్గాప్రసాద్, ఎ.ఐ అండ్ డి.ఎస్ విభాగాధిపతి బి.హనుమంతరావు, కంప్యూటర్ సైన్స్ (సైబర్ సెక్యూరిటీ) విభాగాధిపతి పి.ఎస్. శిల్ప కన్వీనర్లుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి, ఐక్యుఎసి ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు తక్షణ అనుమతులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుకు సంబంధించిన అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికవాడలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సింగిల్ విండో పద్ధతిపై పరిశ్రమల

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ఏర్పాటుకు తక్షణ అనుమతులు, రాయితీలు కల్పించాలన్నారు. వచ్చే సమావేశం నాటికి పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కరించాలని సూచించారు.పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.సముద్ర నాచు పెంపకానికి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం స్థలం కొనుగోలుకు సొంత నిధులను వెచ్చిస్తామని, రోడ్డు అనుసంధానం, విద్యుత్ తదితర సౌకర్యాలు కలిగిన తీర ప్రాంతంలో అనువైన స్థలాన్ని కేటాయించాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్త కనకదుర్గ కలెక్టర్ ను కోరారు. ఆయన వెంటనే మత్స్య శాఖ జిల్లా అధికారితో ఫోన్లో మాట్లాడి అనువైన స్థలం కోసం అన్వేషించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డిఆర్డిఎ పీడీ వై.హరిహరనాథ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గన్నవరం: యువకుల్లో ఉన్న స్కిల్స్ని బట్టి ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఉపాధి కల్పన జిల్లా అధికారి విక్టర్ బాబు అన్నారు. మంగళవారం నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్మేళా నిర్వహించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.నరేష్కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ జాబ్మేళాలో బజాజ్ క్యాపిటల్, ఫ్లిప్కార్ట్, శ్రీ రామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 28 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా వారిలో 16 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నియామకాధికారి తుర్లపాటి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సుజిత్, ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

ప్రజాశక్తి-ఉంగుటూరు: క్రీడలు ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ అనిల్ సుంకర అన్నారు. తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 17వ క్రీడా వార్షిక మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ప్రతిఏటా క్రీడా మహోత్సవం నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు. విద్యార్థులకు విద్య ఎంత అవసరమో క్రీడలూ అంతే అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో ఫుట్బాల్, వాలీబాల్, త్రో

బాల్, క్రికెట్ లాంటి క్రీడలకు నిరంతర శిక్షణ కొనసాగుతుందన్నారు. అనంతరం మంగళవారం జరిగిన వివిధ క్రీడల్లో 621 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గన్నవరం తాలూకా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహన్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాణ ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ పిలుపుమేరకు గన్నవరం ఎమ్మార్వో శివప్రసాద్కు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి దాదావల్లి సాహెబ్, నందం బసవేశ్వరరావు, కోటేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి పిజివిఎల్ఎం నాల్గో సెమిస్టర్, బిఫార్మసీ మూడో సెమిస్టర్, బిటెక్ మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.రాంజీ విడుదల చేయడం జరిగిందని పరీక్షల నియంత్రణాధికారి డా పి.వీర బ్రహ్మచారి తెలిపారు. పీజీవిఎల్ఎం 95.24 శాతం, బి ఫార్మసీ 92.34 శాతం, బిటెక్ 68.31 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. పునఃమూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకొనే వారు ఈ నెల 24వ తేదీలోపు వెబ్సైట్లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు www.kru.ac.in వెబ్సైట్ను సంప్రదించాలని తెలిపారు.

కరాటే పోటీల్లో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి: ఈ నెల 16న నిర్వహించిన జెయస్కెయస్ ఆలిండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్లో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 750 మందికి విద్యార్థులు పాల్గొన్నారు. అందులో కొమ్మారెడ్డి విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో పతకాలు సాధించారు. పి.యోక్షిత 11

సంవత్సరాల కటా విభాగంలో ప్రథమ స్థానం, 9 సంవత్సరాల కటా విభాగంలో హర్షిణి, ఎం.డి. ఫర్హాన్, టి.దీక్షిత్ ప్రథమ స్థానం, జి.సిరి తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, సెక్రెటరీ, కరెస్పాండెంట్ శోభ, స్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు, కరాటే కోచ్ వెంకటేశ్వరరావు అభినందించారు.

ఆకస్మిక విపత్తులపై మాక్డ్రిల్

ప్రజాశక్తి-నాగాయలంక: ఆకస్మిక విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏపీఎస్డీఆర్ఎఫ్ బృందం పలు ప్రదర్శనల ద్వారా మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నాగాయలంక

శ్రీరామ పాద క్షేత్రం వద్ద ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్ బందాలు మాక్ డ్రిల్ నిర్వహించారు. మానవ తప్పిదం లేదా ప్రకృతి వల్ల సంభవించే విపత్తులు అగ్ని ప్రమాదాలు, వరదలు సంభవిస్తే ఎలా ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవాలో వాటిపై ప్రయోగాత్మకంగా ప్రదర్శనలు చేశారు. విపత్తులు సంభవించినప్పుడు అప్రమత్తంతో రక్షణ పొందవచ్చునని ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీవో స్వాతి, నాగాయలంక తహసీల్దార్ హరినాథ్, అవనిగడ్డ సిఐ యువకుమార్, నాగాయలంక ఎస్ఐ రాజేష్, ఫిషరీష్ ఏడీ ప్రతిభ పాల్గొన్నారు.

తొలి దశలో కేన్సర్ను గుర్తిస్తే నివారణ సాధ్యం : రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ప్రతి ఏడాది క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కేన్సర్ లాంటి రోగాలను ముందే గుర్తించడం సాధ్యమవుతుందని, అప్పుడు దానిని నివారించడం సులభమవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మణిపాల్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో

ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డా ఎం శ్రావణి, మణిపాల్ ఆసుపత్రి కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్రెడ్డి పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలిప్పించండి

సిపిఎం బృందానికి పేదలు మొర

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ): మొవ్వ మండల పరిధిలోని భట్ల పెనుమర్రులో సిపిఎం ప్రజా చైతన్యయాత్ర మంగళవారం నిర్వహించారు. ఐదు దశాబ్దాల క్రితం వంద మంది పేదలకు పంచిన డొంక పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వలేదని గ్రామస్తులు తెలిపారు. కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టినా తమను ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసుకుంటున్న డొంక పోరంబోకు భూములకు 2008 వరకు భూమి శిస్తు కూడా చెల్లించామని తెలిపారు. డొంక భూములకు పట్టాలేనందున రైతు భరోసా, ఇతర ప్రభుత్వ

మొవ్వలో...

సహాయాలు పొందలేకపోతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించి తమ భూములకు పట్టాలు ఇప్పించేలా కృషి చేయాలని సిపిఎం నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు, సీనియర్ నాయకులు అయినంపూడి వెంకటేశ్వరరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు భూషా కమల, ఆలూరి సువర్ణమ్మ, కొడాలి ఏసోబు, కంచర్ల పెద సుబ్బారావు, గుడివాడ రవి, కొడాలి రామయ్య, అద్దేపల్లి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: ఆరుగాలం కష్టపడి పండించిన అపరాలకు (మినుములు, పెసలు) ధర పడిపోయిందని, గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తేలప్రోలు గ్రామ హరిజనవాడలో మంగళవారం సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్ర దృష్టికి గ్రామస్తులు పలు రకాల సమస్యలు తీసుకొచ్చారు. గ్రామంలో దళితులకు శ్మశానం లేదని, డ్రైనేజి నీరు లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారాయని, దీని కారణంగా అనారోగ్యాలకు

ఉంగుటూరులో...

గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని, వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరారు. కౌలుదారులుగా తమకు గుర్తింపు కార్డు రావడంలేదని, దాని వల్ల ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం అందడం లేదని, కష్టపడి పండించిన రెండో పైరుకు ధర లేక ఇళ్లల్లోనే నిల్వ చేసి ఉంచామని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మండల నాయకులు మాగంటి సాంబశివరావు, చౌటపల్లి ప్రభాకరరావు, స్థానికులు వేమూరి రోశయ్య, యలమర్తి స్టాలిన్, ముల్లంగి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

తేనె పరిశ్రమలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండల కేంద్రమైన తోట్లవల్లూరులో మంగళవారం తేనె పరిశ్రమల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా టీవీ రావు (కెవిఐసి)ఎగ్జిక్యూటివ్ పాల్గొని మాట్లాడారు. ఈ పరిశ్రమల గురించి మరియు తేనె ఉత్పత్తుల గురించి వివరంగా వివరించారు.. ఈ సంవత్సరము దాదాపు 700 తేనె పెట్టెలను (కెవిఐసి)ద్వారా పంపిణీ చేశామని తెలిపారు. రైతులు ఈ పరిశ్రమకు ఆసక్తిగా ఉన్నట్లయితే కెవిఐసి ద్వారా శిక్షణ ఇచ్చి వారికి

కూడా తేనె పెట్టెలు వాటికి సంబంధించిన పరికరములు ఉచితంగా ఇస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ డా. ఎస్. గ్రేస్, శ్రీ హరినాథ్, కోటిరెడ్డి ఆర్ఎల్ మూర్తి, జె.జ్యోతి, చందు జోసెఫ్ సుందరం పాల్గొన్నారు.

వెంకట నారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయయకులు

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : సిపిఎం పార్టీ సానుభూతి పరుడు పొద్దుటూరు వెంకట నారాయణ (70) మంగళ వారం మృతి చెందారు. మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన వెంకట నారాయణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. మండల కార్యదర్శి బి.రాము, మండల కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్ టి.రమేష్, ఎం.రామచంద్రయ్య, నాగరాజు, రామకృష్ణ, వెంకట్, నరసింహారావు, తదితరులు సిపిఎం జెండాను కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సాగర్ జలాల విడుదలకు వినతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : సాగర్ జలాలను విడుదల చేయాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రైతులు దాళ్వా పంట, మెట్ట పంటలను వేసి ఉన్నారనీ, చెరువులో నీరు లేక పూర్తిగా ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఈ సమయంలో సాగర్ జలాలకోసం రైతులు, పశువుల యజమానులు ఎదురు చూస్తున్నారనీ, ఒప్పందం ప్రకారం ఏప్రిల్ నెలాఖరు వరకు సాగర్ జలాలు రావలసి ఉన్నప్పటికీ ఇంకా నీరు విడుదల కాలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వెంటనే సాగర్ జలాలను విడుదల చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, ఎం.మాధవరెడ్డి, అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, జంగా వెంకటరెడ్డి, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, నరెడ్ల రామిరెడ్డి పాల్గొన్నారు.

భీమవరం, మక్కపేటలో రైతులకు అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని భీమవరం, మక్కపేట గ్రామాల్లో గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామవనరులు, సంస్థల చిత్రపటం, పంటల సరళి, విశ్లేషణ, వ్యవసాయ సమస్యల విశ్లేషణ చెట్టు చిత్రపటాలను వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు వివరించారు. గ్రామ పెద్దలకు, విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుత్ రాజు మరిన్ని వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర సచివాలయ సిబ్బంది, ఆదర్శ రైతులు, గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల చిత్రాలను పరిశీలించి కృషి విజ్ఞాన కేంద్రం బాధ్యులు తగు సలహాలందించారు.

ఘనంగా రామాలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం) పునః ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ, శిఖర సంప్రోక్షణ కార్యక్రమాలను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు.

నేటికీ మహిళల పట్ల వివక్ష : ఐద్వా

ప్రజాశక్తి - తిరువూరు : సమాజంలో సగభాగమై, అన్ని రంగాల్లో శక్తి సామర్థ్యాలు కలిగి ఉండి, సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళల పట్ల నేటికీ వివ క్షత కొనసాగుతుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను ఐద్వా తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక దారా పూర్ణయ్య టౌన్షిప్‌లో మహిళా దినోత్సవం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీదేవి మాట్లాడుతూ స్త్రీని సమానంగా గౌరవించే పరిస్థితి పాలకులు నేటికీ కల్పించలేక పోతున్నారన్నారు. కొన్ని సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న హక్కుల ఫలితంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, పలు రకాల ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పేదరికంలో మగ్గుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళ వికలాం గురాలుకు ఐద్వా తిరువూరు పట్టణ కమిటీ ఆర్థిక సహాయం అందజేసింది. ఈ కార్యక్రమంలో ఐద్వా తిరువూరు పట్టణ కమిటీ కార్యదర్శి ఎం.లక్ష్మి, మహిళా సంఘం నాయకులు పి.తులసీరాణి ఎం.నాగమణి, సిహెచ్.శ్రావణి, మేడిది లక్ష్మి, షేక్. షకీ లా, వి.అనూష, పి.రమ్య పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కె.వెంకటరత్నం, జెవివి ఎం.హరి కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు చట్టు వెంకటేశ్వర రావు, పి.శ్రీనివాసరావు కార్యక్రమానికి సహకరించారు.

మహిళా దినోత్సవ వారోత్సవాల్లో మాటాడుతున్న ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీదేవి

వేపలవాగులో చెత్త తొలగింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వేపలవాగు 5, 6, 7 వార్డులకు సంబంధించి మురికి నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారం వేపలవాగులో పేరుకుపోవడంతో మంగళవారం జెసిబితో తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ సిబ్బంది ఈ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ అధికారులు నెలరోజుల క్రితం ఫిర్యాదు చేస్తే కేవలం ఒక అరగంట జెసిబితో పని చేయించి వెళ్ళిపోతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పూర్తిగా వేపలవాగులో ఉన్న పూడిక, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పొక్లెన్లు ట్రాక్టర్ల ద్వారా బురదను తొలగించి ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు దోమల బెడద తొలగించాలని కోరారు. ఈ విషయమై ఎంఎల్ఎ, స్థానిక అధికారులు స్పందించి పనులు చేయించాలని కోరారు. వేపల వాగుకు ఆనుకుని ఇళ్లల్లో మురిగినీరు చేరుతోందని ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని చెప్పారు.

తిరుపతమ్మ తిరనాళ్లలో సందర్శకుల సందడి

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలులో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ చిన్న తిరణాల్లో భాగంగా పసుపు కుంకుమల మహోత్సవాలు కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ప్రధాన ఘట్టమైన అనిగండ్లపాడు గ్రామం నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ పుట్టింటి పసుపు కుంకుమ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. పండ్లు, పూలు, వస్త్రాలు, తదితర ప్రాముఖ్యమైన వస్తువులతో ఏర్పాటు చేసిన వాహనాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ వాహనాన్ని ప్రారంభించారు. ఈవో కిషోర్ కుమార్, ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ధర్మకర్తలు, అధికారులు గోపురం వద్ద స్వాగతం పలికి అమ్మవారికి సమర్పించారు. ఆలయం వద్ద పరిసర ప్రాంతాలు యాత్రికులతో సందడిగా మారాయి. దూరప్రాంతాల యాత్రికులు గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. తిరనాళ్ల సందర్భంగా ఏర్పాటుచేసిన నాటకాలు, నృత్యాలు, బుర్రకథలు, ఎగ్జిబిషన్ యాత్రికులను ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ కిషోర్ కుమార్, ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, ఆలయ ధర్మకర్తలు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. జనసేన జిల్లా నాయకులు సామినేని ఉదయభాను, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, తిరుపతమ్మ పసుపు కుంకుమల ఎడ్లబండ్లు తరలి వెళ్లే సందర్భంగా ప్రభల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

బోనాలు సమర్పిస్తున్న ఆలయ ఇఒ కిషోర్ కుమార్, ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు

దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన వాస్తవ్యులు కొమరగిరి నాగేశ్వరరావు తిరుపతమ్మ దేవస్థానంలో అన్నదానానికి రూ.5.116 విరాళం అందజేశారు. ఈ విరాళం చెక్కు రూపంలో ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు దేవస్థానం తరుపున దర్శనం కల్పించి, ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : బైకు అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొనటంతో ఇద్దరికి గాయాలైన సంఘటన పెనుగంచిప్రోలు మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... జగ్గయ్యపేట చెరువు బజారుకు చెందిన ఇద్దరు వ్యక్తులు జగ్గయ్యపేట నుండి సుబ్బాయిగూడెం వస్తుండగా ఎస్‌సి కాలనీ దగ్గర్లో ఉన్న వాగు మూలన ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు 108 ద్వారా నందిగామ ప్రభుత్వాస్పత్రికి క్షతగాత్రులను తరలించారు.

నందిగామలో 38.5 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో 38.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నందిగామ పట్టణ పరిధిలో మంగళవారం 38.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలి పారు. నిన్న మొన్నటి వరకు 35, 37 డిగ్రీలు గా ఉన్న వాతావరణం క్రమేపీ పెరుగుతూ వస్తుంది. రాబోయే కాలంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేసవి తాపం మొదల వడంతో ప్రజలు నీరు, మజ్జిగ వంటి పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

కొత్తపేటలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి -కంచికచర్ల : కంచికచర్ల మండలంలో కొత్తపేట గ్రామంలో మంగలవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డిఎం కె.నాగమల్లిక హాజరయ్యారు. రైతులకు సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్లు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి కందిపొలం సందర్శించారు. ఈ సందర్భంగా పలులుయు రైతులు కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు రుచ్చి సాహిత్య పాల్గొన్నారు.

విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 దైనందిన దర్శిని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ కార్యాలయంలో పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళా వెంకట్రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ రంగం లో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి వెల్ఫేర్ అసోసి యేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కేశన శంకరరావు, ఎస్‌పిడిసిఎల్ కార్యదర్శి వైవి. సునీల్, సంఘం అసోసియేట్ అధ్యక్షుడు జి.రాము, సిపిడిసిఎల్ నుండి కె.ఉమా మహేశ్వరరావు, ఎన్.వీరాంజనేయులు, విజయనగరం నుండి జిల్లా అధ్యక్షుడు ఆర్.అప్పలనాయుడు, ఆర్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

నగర పంచాయతీ కార్యాలయము. తిరువూరు
బహిరంగ వేలం నోటీసు

ఆర్.ఓ.సి నెం. 169/2022/ఏ1 **తేది.18-03-2025.**

తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 2025-26 సంవత్సరమునకు కూరగాయల మార్కెట్టు షాపింగ్ కాంప్లెక్స్, మరియు సెండ్రీ మార్కెట్టులకు సంబంధించి ది.22-03-2025న సాయంత్రం గం 04.00లకు నగర పంచాయతీ కార్యాలయము ఆవరణలో బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వబడును సదరు బహిరంగ వేలంలో పాల్గొనువారు ముందుగా ఈ దిగువ నుదహరించిన విధముగా గజిట్ నోటిఫికేషను షరతులుకు లోబడి వేలంపాటలయందు పాల్గొన వచ్చును. మరియు ఇతర వివరములకు కార్యాలయం పని చేయు వేళల యందు సంబందిత గుమస్తా నుండి తగు సమాచారం తెలుసుకొనువచ్చును.

వ.నెం	గుత్త వివరము	దాఖలు చేయవలన సాల్వెన్సీ	వేలము కాలములో ముందుగా చెల్లించవలసిన దరావతు రూ.	వేలం కాలములో ముందుగా ఉడ్పు ఛార్జీలు నిమిత్తము చెల్లించవలెను.	గుత్తకాల పరిమితి
1.	సండ్రి మార్కెట్టు	5,00,000/-	3 నెలల అడ్వాన్సు		01-04-2025నుండి 31-03-2026వరకు
2	పేటబాపనయ్య కూరగాయల మార్కెట్ (ఒకొక్కషాపుకు)	1,00,000/-	వేలం పాటపై 4 నెలలఅడ్వాన్సు	1000/-	01-04-2025నుండి 31-03-2026వరకు
3.	సుంకరవీరభద్రరావు షాపింగ్ కాంప్లెక్స్ షాపు.నెం. 06,07	1,00,000/-	10,000/-		01-04-2025నుండి 31-03-2028వరకు

గమనిక:- వేలం పాటలో పాల్గొనదలచినవారు ముందుస్తుగా రూ 100/- స్టాంపు పేపరును సమర్పించి వేలం పాటలో పాల్గొనవలెను. వేలంపాటకు ముందుగా నిర్దేశిత సాల్వెన్సీ ఇ.సి. బ్యాంకు అకౌంటు నకలు సంబంధిత గుమస్తాకు అందజేయవలెను.

సం/- కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

మహిళల భద్రతే ప్రధాన ధ్యేయం : ఎస్‌పి

శక్తి టీమ్‌లను ప్రారంభిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఉత్తర్వుల మేరకు మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు, మహిళల భద్రతకు భరోసాగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 40 మంది సిబ్బందితో 20 శక్తి టీం బృందాలను ఏర్పాటు చేసి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శక్తి టీంలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో అదనంగా 12 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదు. మహిళల రక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని దానికి అనుగుణంగా అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్ర స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఒక ఎస్సై నేతత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, ముగ్గురు పురుష కానిస్టేబుళ్లతో మొత్తం ఆరుగురు సభ్యులతో కూడిన 12 శక్తి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ శక్తి టీం బందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తూ, సామాన్య ప్రజలలో కలిసిపోయి పరిస్థితులను గమనిస్తూ అవసరం మేరకు పని చేస్తాయన్నారు.విరంతా నిరంతరం కళాశాలలు, బస్టాండ్, షాపింగ్ మాల్స్, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో పహార కాస్తూ, మహిళలపై జరిగే వేధింపులను అరికట్టడంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. మహిళలు చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా సహాయం కోసం అర్జిస్తే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని వారికి భరోసాగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ బి సత్యనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాఘవయ్య, రవికిరణ్ , ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులు ఏర్పాటు చేయాలి : బొబ్బా

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఆర్టీసీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావును అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు, పారిశ్రామికవేత్త ఎన్నారై బొబ్బా గోవర్ధన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు వివరించారు. విజయవాడలోని ఆర్టీసీ చైర్మన్ కార్యాలయంలో గోవర్ధన్ కలిసి రాత్రి సమయాల్లో అవనిగడ్డ నుంచి నాగాయలంక కోడూరు మండలాలకు వెళ్లే ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాత్రి పది గంటల తర్వాత ఈ రెండు ప్రాంతాలకు బస్సు లేకపోవడం వల్లే ఇబ్బంది పడుతున్నారని గోవర్ధన్ తెలిపారు. రాత్రి 10:30 గంటలకు లేదా 11 గంటల సమయంలో విజయవాడ నుంచి వచ్చే బస్సులను నాగాయలంక రోడ్డుకు ఒకటి కోడూరు రోడ్డుకు ఒకటి పొడిగించాలని గోవర్ధన్ కోరారు. ఇందుకు స్పందించిన చైర్మన్ అధికారులతో చర్చించి ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు గోవర్ధన్ చెప్పారు.



స్వయం ఉపాధిపై కొనసాగిన శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల ఆధ్వర్యంలో అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని బందులాయి చెరువు గ్రామంలో మహిళల స్వయం ఉపాధితో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రెండవ రోజు మంగళవారం మామిడితో విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి సుధారాణి మాట్లాడుతూ విలువ ఆధారిత ఉత్పత్తులు నేర్చుకొని మహిళలు స్వయం ఉపాధి పొందాలని కోరారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి కృష్ణవేణి మాట్లాడుతూ మామిడి ఉపయోగాలు లభించే పోషకాలు గురించి వివరించారు మహిళలకు మామిడి మామిడి చాక్లెట్స్ మామిడి తాండ్ర మామిడి జూసు వంటి పదార్థాల ఉత్పత్తుల గురించి సూక్ష్మంగా తయారు చేసే విధానం చూపించారు. మామిడి ఉత్పత్తులకు బయట మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. వీటిపై ఆసక్తి చూపి మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి, డాక్టర్ యశ్వంత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఒంటిపూట నిర్వహణపై హర్షం

ప్రజాశక్తి-కంకిపాడు

వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒంటిపూట బడులు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడంపై కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎండలు పూర్తిగా తీవ్రరూపం దాల్చక ముందే, చిన్నారులు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకై సరైన సమయోచిత నిర్ణయం తీసుకున్నందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉగాది కవి సమ్మేళనం

ప్రజాశక్తి-అవనిగడ్డ: శ్రీ విశ్వా వసు నామ ఉగాదిని పురస్కరించుకుని అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివిసీమ కవులతో విజయవాడ ఆకాశవాణి వారి సౌజన్యంతో ముందస్తుగా ధ్వని ముద్రణ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. దివిసీమ హలో సాహితీ సమితి తెలుగు సావిడి భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్ అధ్యక్షత వహించి కవిత గానం చేశారు. ఆకాశవాణి సంచాలకులు బి వెంకటేశ్వర్లు ప్రయోక్త చుండూరు మాణిక్యాలరావు పర్యవేక్షించగా ఈ కవుల సమ్మేళనంలో ప్రముఖ కవులు అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, పోషడుపు సుబ్బారావు, సుహిత భారతి, డాక్టర్ డి ఉమారాణి, జి సూర్యనారాయణ, జల్లూరి

రమాకుమారి నాయుడు, బసవ కామేశ్వరి, సింహాద్రి పద్మ, వంగర శేషగిరిరావు, చిన్నగిరి లతా మోహన్, నడకుదుటి రాధాకృష్ణమూర్తి, దివి ఝాన్సీ, సురగం రామకృష్ణ తమ ఉగాది కవితలను రాగయుక్తంగా చదివి వినిపించి వీక్షకులను కవితా అభిమానులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ విద్యాసంస్థల అధినేత కొండవీటి ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

319 మంది కార్మికులకు ఈశ్రమ్ నమోదు

ప్రజాశక్తి-గుడివాడ : ఈశ్రమ్ పోర్టల్‌లో ఆటోనగర్‌లో ది కష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం 93 మంది కార్మికులు నమోదు చేసుకున్నారని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మొత్తం 319 మంది కార్మికులు ఈ మూడు రోజుల్లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇంకా ఈ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని మిగిలిన కార్మికులు కూడా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, ఎస్.కె మొహిద్దిన్ భాష, ఎస్కే కాజా, ఎస్ కే రహమాన్, మహాదేవ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరకట్టపై ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో కృష్ణా కరకట్టపై అక్రమంగా నిర్మించిన రెండు పాకాలను కరకట్ట పక్కనే పొలం కలిగిన రైతు ఫిర్యాదు మేరకు పోలీస్ రెవెన్యూ విద్యుత్ అధికారుల సమన్వయంతో ఆర్సి అధికారులు మంగళవారం జెసిబి తో తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీకాకుళం వద్ద కష్ణకరకట్టపై అక్రమ నిర్మాణాలు పదుల సంఖ్యలో పెరిగాయి. ఇదే అదునుగా భావించిన కొందరు ఆక్రమణదారులు కరకట్టపై పక్కా నిర్మాణాలతో నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. అక్రమ షాపుల్లో బెల్టు షాపులు ఏర్పాటు చేసి 24 గంటలు వ్యాపారాలు సాగిస్తున్నారు. శ్రీకాకుళం కరకట్ట పక్కన పొలం కొనుగోలు చేసిన రైతు, పొలానికి బాట వేసుకునేందుకు అడ్డుగా ఉన్న రెండు గుడిసెలు తొలగించాలని ఆక్రమణదారులను కోరగా వారు తొలగించకపోవడంతో ఆ రైతు పలుమార్లు అధికారుల చుట్టూ తిరగగా అధికారులు స్పందించకపోవడంతో చివరకు సోమవారం కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు ఆక్రమణలను తొలగించారు.

తాత్కాలిక చర్యలే...

రోజుకొకరు దర్జాగా కరకట్టపై పక్కా నిర్మాణాలు చేసుకొని వ్యాపారం సాగిస్తుంటే అధికారులు తమకెందుకులే అని పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరించటం కారణంగా ఈ ఆక్రమణలు పెరిగాయని పలువురు శ్రీకాకుళం గ్రామస్తులు వాపోతున్నారు. భారీగా ఆక్రమణలు జరుగుతున్నా కరకట్టపై సగం వరకు ఆక్రమించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్డుపై ఉన్న షాపులను సైతం వదిలేసి కేవలం రెండు గుడిసెలు మాత్రమే తొలగించి చేతులు దులుపుకోవడం పట్ల రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆర్సి అధికారులకు, సిబ్బందికి ఆక్రమణల విషయం తెలిసినా ముందుగా వాటిని నిరోధించకపోవటంతో నేడు ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్థులు వాపోతున్నారు. తాత్కాలిక చర్యలు కాకుండా ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి కష్ణ కరకట్టపై గల ఆక్రమణలన్నిటిని గుర్తించి వాటిని శాశ్వత ప్రతిపాదికన తొలగించడంతోపాటు ఆక్రమణలు జరుగుతున్న అడ్డుకోకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించని అధికారులను సైతం బాధ్యులుగా చేస్తూ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ఆక్రమణలు జరగకుండా అడ్డుకోవాలని, కరకట్టను సంరక్షించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

జానన్న ట్రస్టు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడివాడ: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో జడా జానన్న ముందు ఉంటారని, గత రెండు రోజులు క్రితం యాక్సిడెంట్‌లో మృతిచెందిన పుసుపులేటి నిరీక్షణ్ కుటుంబ సభ్యులకు అలాగే క్యాన్సర్ బారిన పడి రక్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు జడా జన్నన్న ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 13వేలు అందించడం గొప్ప విషయమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ అన్నారు. మంగళవారం స్థానిక గుడ్‌మెన్ పేటలోని జడా జానన్న ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ జడా జాన్‌రాజు(జానన్న) మృతి చెందిన నిరీక్షణ్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు, క్యాన్సర్ వ్యాధి వల్ల బాధపడుతూ చికిత్స పొందుతున్న వ్యక్తికి రక్తం నిమిత్తం రూ.3200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి బాలు, కాటూరి శ్రీనివాస్, కలపాల ఏసురాజు, నిరంజన్, ఏబేల్, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సిఎస్ఎస్ఆర్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం: పదో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, ఎస్డీఆర్ఎఫ్ (సౌత్, సౌత్-సెంట్రల్ జోన్) ప్రాంతీయ స్థాయి సిఎస్ఎస్ఆర్ పోటీలను సోమ మంగళవారాల్లో కొండపాలూరు గ్రామ పరిధిలోని ఎన్‌డిఆర్ఎఫ్‌లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఈ పోటీల్లో విజేతగా నిలిచి ప్రతిష్టాత్మకమైన ప్రాంతీయ స్థాయి సిఎస్ఎస్ఆర్ ట్రోఫీని గెలుచుకుంది. ఒడిశా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ద్వితీయ స్థానంలో నిలిచింది. పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు రాష్ట్రాల నుండి ఒక్కో ఎస్‌డిఆర్ఫ్ బృందం, కేరళ అగ్నిమాపక శాఖ నుండి ఒక బృందం పాల్గొన్నాయి. ముగింపు వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక పోలీసు బెటాలియన్ల ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

బి.రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఆర్ఎఫ్ డిఐజి హరి ఓం గాంధీ, కమాండెంట్లు నాగేంద్ర శర్మ, నిరంజన్ సింగ్, జఫిరుల్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, గుడ్లవల్లేరు

ఆర్.ఓ.సి. నెం. 10/2025 తేది : 17-3-2025

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీకి 2025-26 సం॥నకు కావలసిన ప్రజారోగ్య సామాగ్రి, పిడబ్ల్యుఎస్ సామాగ్రి, స్టేషనరీ సరఫరా చేయుటకుగాను ది. 25-3-2025 వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల నుండి 4-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 4-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరుదార్లు నిర్ణీత డిపాజిట్ చెల్లించి సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను. డిపాజిట్ లేని టెండర్లు తిరస్కరించబడును. మిగిలిన విషయాలు యీ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు
1.	ప్రజారోగ్య సామాగ్రి	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5000/-లు
2.	నీటిసరఫరా సామాగ్రి	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5000/-లు
3.	స్టేషనరీ	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5000/-లు

గమనిక:- పంచాయతీ నిధుల నిల్వలను బట్టి బిల్లులు చెల్లించబడును. మెటీరియల్ నాణ్యత లేని యెడల సరుకు తిప్పి పంపబడును.

సం/- ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు

సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు.

సారా రహిత జిల్లా లక్ష్యంగా కొత్త నవోదయం

జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - తిరువూరు : గ్రామాన్ని, మండలాన్ని, జిల్లాను నాటుసారా రహితంగా మార్చేందుకు నవోదయం 2.0 దోహద పడుతుందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్, తదితర శాఖాల సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేసే దిశగా కొనసాగుతుందని చెప్పారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తిరువూరు శ్రీవాహిణీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన నవోదయం 2.0 అవగాహన సదస్సులో కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రత్యేక ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా తిరువూరు డివిజన్‌లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపిస్తున్నాయన్నారు. సారా తాగితే అధోగతి, మానితే పురోగతి నినాదంతో నాటు సారాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నామన్నారు. మొదటి దశ నవోదయం మంచి ఫలితాలు ఇచ్చిందని, ఇదే స్ఫూర్తితో పూర్తి నిర్మూలన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0ను ప్రారంభించినట్లు వివరించారు. నాటుసారాను ఓ వ్యాపారంగా మార్చుకున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జీవనోపాధిగా నాటుసారాను ఎంచుకున్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిస్తామని పేర్కొన్నారు. తిరువూరు డివిజన్‌లో ఐదు గ్రూప్-ఎ గ్రామాలు (నాటుసారా కాయడం, అమ్మడం) ఉన్నాయని, 9 గ్రూప్-బి గ్రామాలు (నాటుసారా తయారీ) ఉన్నాయన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలో 26 గ్రామాలను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటుసారా తాగడం వల్ల శాశ్వత అంధత్వంతో పాటు వివిధ అనారోగ్యాల బారినపడుతున్నారని కలెక్టర్ ఆవదన వ్యక్తం చేశారు. కిడ్నీ వ్యాధులకు ఈ నాటుసారా కూడా ఒక కారణమని, ఈ నేపథ్యంలో నాటుసారాను ఆనవాళ్లు కనపడకుండా చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాజాతా ప్రదర్శనలతో పాటు ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డిఒ కె.మాధురి, డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ వై.శ్రీనివాసచౌదరి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ మండల కమిటీల అధికారులు, శాఖల అధికారులు పాల్గొన్నారు. కాపు సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దుతామని అధికారులతో సిబ్బందితో ప్రజాప్రతినిధులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

కృతిమమేథదే భవిష్యత్తు : ఆర్‌వి టెక్ ప్రతినిధి రమేష్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : భవిష్యత్తు అంతా కృతిమమేథ విజ్ఞానంతోనే ముడిపడి ఉందని దీనిపై విద్యార్థులకు అవగాహన అవసరమని మంగళగిరి ఐటి పార్క్‌కు చెందిన ఆర్‌వి టెక్ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి ఉడతా రమేష్ అన్నారు. పిబి సిద్ధార్థ కళాశాల కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్ సైన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ దరఖాస్తు రూపొందించడంలో మెళుకువలు అనే అంశంపై సోమవారం కళాశాలలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఉడతా రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంసిఎ, ఎంబిఎ, ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్ విద్యార్థులతో రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఒక ఉద్యోగానికి చాలామంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వాటిని సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఏ విధంగా ఎంచుకుంటున్నారో తెలిపారు. ఏ విధంగా అభ్యర్థులు ఉద్యోగ దరఖాస్తు రూపొందిస్తే సంస్థలు పరిగణనలోకి తీసుకుంటాయో వంటి మెళుకువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ సి.జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌వి టెక్ సాల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి ఉడతా రమేష్

ఇపిఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించిన పెన్షనర్లు

ప్రజాశక్తి - విజయవాడ : పోలీసు నిర్బంధాన్ని సైతం లెక్క చేయక పెన్షనర్లు స్థానిక విజయవాడ దుర్గాపురంలోని అగ్రహారంలోని ఇపిఫ్ ఆఫీసును ముట్టడించి, అనంతరం ధర్నా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇపిఎస్ 95 పెన్షనర్ల కనీస కోర్కెలను నిరాకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా ఇపిఫ్ పెన్షనర్ల ఆల్ ఇండియా కో ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఎపిఆర్‌పిఎ రాష్ట్ర, కృష్ణా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన వివిధ రంగాల్లోని పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని పెన్షనర్లు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ శాస్త్రి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. కరువు భత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ9వేలు, ఎటువంటి వివక్షత లేకుండా అందరికి హయ్యర్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్యంలో ఉచిత వైద్యం, రైల్వే ప్రయాణాల్లో 50 శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్లు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుంటే ఐక్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కృష్ణాజిల్లా కార్యదర్శి పిఎస్‌రావు, పెన్షనర్లు పాల్గొన్నారు.

ఇపిఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించిన పెన్షనర్లు

పిబి సిద్ధార్థలో జీవశాస్త్ర విభాగాల పోషకాహార ప్రదర్శన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ పి.బి.సిద్ధార్థ కళాశాలలో జీవశాస్త్రాల (వృక్ష, జంతు, జీవ సాంకేతిక శాస్త్రాలు) విభాగాలు, స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ బయోలాజికల్ సైన్సెస్ సంయుక్త నిర్వహణలో మంగళవారం విక్చువల్ ఎక్స్‌పో జరిగింది. ఈ పోషకాహార ప్రదర్శనను ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ ప్రారంభించారు. పోషకాహారం పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. పోషక విలువలుండే రాగి ఇడ్లీ, మిల్లెట్ అట్లు తదితర సమతుల్య ఆహారాన్ని విద్యార్థులతో తయారు చేయించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని డైరెక్టర్, జంతుశాస్త్ర విభాగాధిపతి వేమూరి బాబురావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మనోరంజని, ఇంటర్నల్ క్వాలిటీ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, వక్ష విభాగాధిపతి డా. పువ్వాడ శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ ఎ.సాంబానాయక్, డాక్టర్ కె.రత్నకుమారి, పి.లలితాప్రియాంక, సిహెచ్.శిరీష పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్

లయోలాలో విజయవంతంగా 'సాంఖ్య - 2025'

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రా లయోలా కాలేజ్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 'సాంఖ్య-2025' సదస్సు మంగళవారం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ డేటా సేకరణ, డేటా ఇంటర్‌ప్రెటేషన్, డేటా విశ్లేషణ విద్యా రంగానికి సారాంశం అని ఆయన అన్నారు. విద్యార్థులు తమ తదుపరి విద్యను గణాంక రంగంలో అభ్యసించాలని విజ్ఞప్తి చేశారు. డేటా అనలిటిక్స్ ప్రాముఖ్యతపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిగ్రీ ద్వితీయ సంవత్సరం వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిరణ్ కుమార్ ఈ కార్యక్రమం 'సాంఖ్య-2025'తో నగరం మొత్తం దృష్టిని ఆకర్షించినందుకు స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సహాయపడే ఎక్స్‌పోజర్‌ను పొందడానికి ఇలాంటి మరిన్ని ఈవెంట్లలో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులందజేశారు ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ నున్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా

విజయవాడ : రంజాన్ మాసం పురస్కరించుకొని మంగళవారం సత్యమార్గం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది పేద ముస్లిం సోదర, సోదరీలకు రంజాన్ తోఫాగా 16 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందజేశారు. సత్యమార్గం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మనం కడుపునిండా తిని పక్కవాడి ఆకలి తీర్చాలన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం దానధర్మాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ సిద్ధిక్ మాట్లాడుతూ ప్రతి ముస్లిం పేద వారికి చేతనైనంత సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హకీం, అబ్దుల్ గఫూర్, అస్లం, షఫీ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ సేవా కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ మచిలీపట్నం రీజియన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్, మైక్ సెట్‌ను మంగళవారం అందచేశారు. గుణదలలోని విజయ మేరీ ఇంటిగ్రాటర్ బ్లైండ్ స్కూలుకు కంప్యూటర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రీజియన్ హెడ్ కె.వెంకటరావు, రీజినల్ చీఫ్ మేనేజర్ వరలక్ష్మి, పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

కంప్యూటర్, మైక్‌సెట్ అందజేస్తున్న రీజినల్ చీఫ్ మేనేజర్ వరలక్ష్మి, సిబ్బంది

కరాటేలో శ్రీనిధి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : జెఎస్ కెఎస్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ ఆధ్వర్యంలో ఆదివారం మచిలీపట్నంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తిరువూరుకు శ్రీనిధి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. జి.నిఖిల్ శాస్త, జి.రోహన్ పునీత్, ఎం.నాగ నిఖిల్ సాయి, సిహెచ్.అభిరామ్ ద్వితీయ స్థానం ఎస్.పవణ్ ఉమా మణికంఠ, ఎం.గేష్ణశ్రీ తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకట నారాయణ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను, ఎపి చీఫ్ సీనియర్ కోచ్‌లు మరకాల రేవంత్, సీనియర్ కోచ్ మోతే నాగేశ్వరరావును ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల కరెస్పాండెంట్ ముత్యాల కిషోర్ బాబు, పీడీ సునీల్, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు అభినందించారు.

లక్కిరెడ్డి డిగ్రీ కళాశాలకు ఐఎస్ఒ గుర్తింపు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగంలో నెలకొల్పుతున్న ఉన్నత ప్రమాణాలకు గానూ ఐఎస్ఒ గుర్తింపు లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కళాశాలను సందర్శించి వివిధ రంగాల్లో కళాశాలలో కొనసాగిస్తున్న ప్రమా ణాలను నిశితంగా పరిశీలించి ఐఎస్ఒ సర్టిఫికె ట్‌ను ప్రదానం చేసిందన్నారు. డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి ఉన్నత ఆశయాలతో కళాశాలలో నిర్మించారని వారి ఆశయాలకను గుణంగా పథకాలను వినియోగించుకుంటూ విద్యార్థుల కు ఉన్నతమైన విద్యను అందిస్తున్నా మన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.